
వైఎస్సార్ పెన్షన్ కానుక నిరంతర ప్రక్రియ


లబ్ధిదారులకు నూతన పెన్షన్లు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు భాస్కరరామయ్య

ఉండ్రాజవరం: పింఛనుకు అర్హత సాధించిన వారి వివరాలను వలంటీర్లు సేకరించి అప్ లోడ్ చేస్తే ఎప్పటికప్పుడు కొత్త పింఛన్లు మంజూరవుతాయని జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య అన్నారు. మండలంలోని తాడిపర్రులో నూతనంగా మంజూరైన 25 పింఛన్లను శనివారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి మాట్లాడుతూ పింఛన్ల ద్వారా సీఎం జగన్ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. ఇప్పటికే దఫదఫాలుగా పింఛను పెంచుతూ రూ. 2,750 చొప్పున అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కట్టా వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ తాతారావు, గారపాటి లచ్చయ్య, మారిశెట్టి నర్సింహ, ఏనుగపల్లి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.



అరెస్టులో రాజకీయ దురుద్దేశాలు లేవు


దేవరపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

- కుంభకోణాల సూత్రధారి చంద్రబాబు నాయుడు
- విలేకరుల సమావేశాల్లో ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, శ్రీనివాస్‌నాయుడు

దేవరపల్లి: పలు కుంభకోణాల సూత్రధారి అయిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడిని స్పష్టమైన ఆధారాలతోనే సీఐడీ పోలీసులు అరెస్టు చేశారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు అరెస్టును ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగా టీడీపీ నాయకులు చిత్రీకరించడాన్ని తప్పుబట్టారు. చంద్రబాబు అరెస్టులో ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు, కుట్రలు, కక్ష సాధింపులు లేవని తలారి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కేవలం ఏడాదిలో చంద్రబాబు రూ.375 కోట్లను కమీషన్ రూపంలో దోచుకున్నారని ఆరోపించారు. భూముల సేకరణ, సైబర్ గ్రిడ్, అసైన్‌మెంట్, స్కిల్‌డెవలప్‌మెంట్, ఇసుక వంటి అనేక కుంభకోణాలు టీడీపీ ప్రభుత్వంలో జరిగాయన్నారు. వాటన్నింటిలో సూత్రధారిగా ఉన్న చంద్రబాబు కేసుల నుంచి ఏ విధంగా బయట పడతాడని తలారి ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ప్రభుత్వంపై టీడీపీ నాయకులు బురద జల్లే ప్రయత్నాలను మానుకోవాలని విపక్షాలకు హితవు పలికారు. రాజధానిలో పంపిణీ చేసిన భూముల్లో ఎక్కడైనా ఒక్క దళితుడికైనా సెంటు స్థలాన్ని ఇచ్చావా? అని చంద్రబాబును ఎమ్మెల్యే వెంకట్రావు ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్ పెద్ద అవినీతిపరులని ఆరోపించారు.

పెండ్యాల శ్రీనివాస్ ఎక్కడ?

ఏ భయం లేకపోతే చంద్రబాబు పీఏ అయిన పెండ్యాల శ్రీనివాస్ ఏమైపోయాడని, రాత్రికి రాత్రి అమెరికా ఎందుకు పారిపోయాడని? ఎమ్మెల్యే తలారి ప్రశ్నించారు. యువగళం పాదయాత్ర పేరుతో లోకేష్ అరాచకాలు, విధ్వంసాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. నల్లజర్ల మండలం తిమ్మనపాలెంలో వైఎస్సార్ సీపీ ఫ్లెక్సీని కిరాయి గూండాలతో ధ్వంసం చేయించాడని గుర్తుచేశారు. చంద్రబాబు తన నిజాయితీని కోర్టులో నిరూపించుకుని బయట పడాలని సూచించారు. చంద్రబాబు అరెస్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ఆయనన్నారు. సమావేశంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, పామాయిల్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారదర్శకంగా విచారణ, ఆధారాల సేకరణ

నిడదవోలు: స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ కుంభకోణంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడి పాత్రపై సీఐడీ విచారణ, ఆధారాల సేకరణ పూర్తి పారదర్శకంగా జరిగాయని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్షతో చేసింది ఎంతమాత్రం కాదని స్పష్టం చేశారు. పట్టణంలో తన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ పేరుతో రాష్ట్ర యువత భవిష్యత్తును తాకట్టు పెట్టి, ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకున్న చంద్రబాబు శిక్ష అనుభవించక తప్పదన్నారు. ఈ కేసులో నిక్కచ్చిగా విచారణ జరిపిన తర్వాతే చంద్రబాబు అరెస్టు జరిగిందన్నారు. దాదాపు 2014 నుంచి కూడా ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న కంపెలనీలపై విచారణ జరుగుతోందని ఎమ్మెల్యే అన్నారు. తాను తప్పు చేయలేదని చంద్రబాబు అనుకుంటే, ఆ విషయాన్ని విచారణలో రుజువు చేసుకోవాలన్నారు. ఈ స్కామ్‌లో చంద్రబాబు పాత్రపై చాలా కాలంగా విచారణ జరుగుతోందన్నారు. చంద్రబాబుకి ఈ విషయాలన్నీ తెలుసని, అందుకే తనను కూడా అరెస్టు చేయవచ్చని మూడు రోజుల క్రితం ఆయన ప్రకటించారని శ్రీనివాస్‌నాయుడు గుర్తుచేశారు. చంద్రబాబును అరెస్టు చేయకపోతే ఈ కేసులో ఆధారాలు, సాక్ష్యాలు తారుమారు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు ఎస్‌కే వజీరుద్దీన్, జెడ్పీటీసీ సభ్యుడు సూర్యారావు, వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల, గ్రామ కమిటీల నియామకం

- ప్రకటించిన గోపాలపురం ఎమ్మెల్యే తలారి

ద్వారకాతిరుమల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీలు కృషి చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సూచించారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం మండల నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే తలారి, పార్టీ గోపాలపురం నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ), రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే తలారి నూతన మండల, గ్రామ కమిటీలను ప్రకటించారు.

మండల కమిటీ అధ్యక్షులు వీరే..

పార్టీ మండల కన్వీనర్‌గా మలసానికుంటకు చెందిన ప్రతాపనేని వాసు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా బుట్టాయిగూడెంకు చెందిన మల్లెపూడి నాగమణి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దొరసానిపాడుకు చెందిన దిర్శిపాం అన్నవరం, యూత్ అధ్యక్షుడిగా ద్వారకాతిరుమలకు చెందిన పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రైతు విభాగం అధ్యక్షుడిగా ఎం.నాగులపల్లికి చెందిన నల్లూరి బాపనయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గుణ్ణంపల్లికి చెందిన బొట్టా నాగదుర్గేశ్వరరావు, సేవాదళ్ కమిటీ అధ్యక్షుడిగా రామన్నగూడెంకు చెందిన జుత్తిక శ్రీను, ప్రచార కమిటీ అధ్యక్షుడిగా కొమ్మరకు చెందిన కనికెళ్ల వెంకటేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ద్వారకాతిరుమలకు చెందిన యిమ్మడి నాగేశ్వరరావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా దొరసానిపాడుకు చెందిన షేక్ అన్సారీ బాషా, పంచాయతీ సెల్ అధ్యక్షుడిగా ఐఎస్ జగన్నాథపురానికి చెందిన పసుపులేటి ఏసుబాబు, బీసీ సెల్ అధ్యక్షుడిగా కోడిగూడెంకు చెందిన యిమ్మడి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సీహెచ్ పోతేపల్లికి చెందిన నిట్టా నాగేశ్వరరావు, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా దొరసానిపాడుకు చెందిన సయ్యద్ తాజుద్దీన్, లీగల్ సెల్ అధ్యక్షుడిగా పంగిడిగూడెంకు చెందిన కె.రాజారావు నియమితులయ్యారు.

గ్రామ కమిటీలు: ఐఎస్ జగన్నాథపురానికి మటపర్తి పుల్లయ్య, ఐఎస్ రాఘవాపురానికి బలే నారాయణ, జి.కొత్తపల్లికి దాసరి ఏసురత్నం, రామసింగవరానికి మునేశ్వర రావు, సీహెచ్ పోతేపల్లికి పి.బాలస్వామి, మద్దులగూడెంకు గంజి మురళి, కోడిగూడెంకు చెలికాని బుల్లియ్య, కొమ్మరకు తాండ్ర సురేష్, రాళ్లకుంటకు ముచ్చే కేశవరావు, దొరసానిపాడుకు కర్రి జటేశ్వరరావు, గుండుగొలనుకుంటకు వామిశెట్టి ఆంజనేయులు, వెంకటకృష్ణాపురానికి ఘంటా విఘ్నేశ్వర రావు, రామన్నగూడెంకు నార్ని నాగేశ్వరరావు, తిమ్మాపురానికి ఆచంట రాకేష్, గొల్లగూడెంకు నిట్టా మురళి, తిరుమలంపాలెంకు వై.సత్యనారాయణ, పంగిడిగూడెంకు మార్గాని చిట్టిబాబు, జాజులకుంటకు బలుమూరి మోహన్‌రావు గ్రామ కమిటీ అధ్యక్షులుగా నియమించారు.

తగినన్ని సీట్లు కేటాయించే పార్టీకే ఓటు

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు
- అచ్చన్నపాలెంలో ఆత్మీయ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న పేరిపోగు వెంకటేశ్వరరావు

నల్లజర్ల: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో 23 అసెంబ్లీ, 3 పార్లమెంట్ స్థానాలను మాదిగలకు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు కోరారు. మాదిగల ఆత్మీయ సమావేశాన్ని శనివారం సాయంత్రం అచ్చన్నపాలెంలోని కాకర్ల గంగరాజు కల్యాణ మండపంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పేరిపోగు మాట్లాడుతూ తాము కోరిన విధంగా సీట్లు కేటాయించే పార్టీకే మాదిగల మద్దతు ఉంటుందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపాలని కోరారు. విజయవాడలో నిర్వహించే మాదిగల యుద్ధభేరి కార్యక్రమానికి మాదిగ సోదరులందరూ హాజరు కావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌చార్జ్ గెల్లా వెంకట శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకట్రాజు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ప్రత్తిపాటి రాంబాబు, నాయకులు గేర శ్రీనివాస్, రాష్ట్ర కో–ఆర్డినేటర్ కొడవటి బుజ్జిబాబు, గాలింకి రాంబాబు, ప్రకావరావుపాలెం ఎంపీటీసీ సభ్యుడు నేకూరి రాజేష్, మర్రి శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో 144 సెక్షన్ అమలు

కొవ్వూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో కొవ్వూరు డివిజన్‌లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు ఆర్డీవో ఎస్.మల్లిబాబు శనివారం ప్రకటించారు. డివిజన్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా 9వ తేదీ నుంచి 16వ తేదీ రాత్రి పన్నెండు గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.అందుచేత నలుగురికి మించి ఒక చోట గుమిగూడడం, ఆయుధాలు కలిగి ఉండడం నేరం అన్నారు. ఈ మేరకు పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు ఆర్డీవో చెప్పారు.

తాడిమళ్లలో హోమియో వైద్య శిబిరం

నిడదవోలు రూరల్: మానవత సేవా సంస్థ మండల శాఖ ఆధ్వర్యంలో తాడిమళ్ల గ్రామంలోని సొసైటీ కార్యాలయం వద్ద శనివారం ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సొసైటీ అధ్యక్షుడు చింతల సీతారామయ్య ప్రారంభించారు. హోమియో వైద్యుడు నిమ్మల రామారావు పర్యవేక్షణలో 53 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవత సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షుడు కాజా గంగరాజు, సభ్యులు కొప్పుల వెంకటేశ్వరరావు, పెనుగొండ వెంకటేశ్వరరావు, బోస్ పాల్గొన్నారు.

46 మంది గర్భిణులకు పరీక్షలు

ఉండ్రాజవరం: ప్రధాన మంత్రి సురక్ష యోజనలో భాగంగా శనివారం ఉండ్రాజవరం పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తణుకు పట్టణానికి చెందిన నిస్సా హాస్పిటల్ ప్రసూతి వైద్య నిపుణురాలు అయేషాఖాన్ 46 మంది గర్భిణులకు ఉచితంగా పరీక్షలు చేశారు. వారిలో అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు రాజనాల ప్రసాద్, డాక్టర్ ఉషాదేవి, పబ్లిక్ హెల్త్ నర్స్ కె.కుమారి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 860 కేసుల పరిష్కారం

కొవ్వూరు: పట్టణంలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 860 కేసులను పరిష్కరించినట్టు ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి జి.రామ్‌గోపాల్ తెలిపారు. మూడు సిట్టింగ్ జడ్జీలతో మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. మొదటి బెంచ్ డి.సత్యవతి, రెండో బెంచ్ జి.ధర్మారావు, మూడో బెంచ్ జి.సాయికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. 17 దావా కేసుల్లో రూ.10,46,300లు, ఎఫ్‌డీ కేసుకు రూ.5లక్షలు, ఆరు ఈడీ కేసులకు రూ.13లక్షలు, ఐదు మనోవర్తి కేసులకు రూ.41.90 లక్షలు, రెండు గృహ హింస కేసులు, ఐదు చెక్ బౌన్స్ కేసులకు రూ.11.30 లక్షలు పరిహారం ఇప్పించామన్నారు.

చంద్రబాబు అరెస్టుపై టీడీపీ శ్రేణుల నిరసన

దేవరపల్లి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ శ్రేణులు శనివారం దేవరపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ధర్నా చేశాయి. పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో రెండు వర్గాల వారు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు.

గోపాలపురం: చంద్రబాబు అరెస్టుకు నిరసనగా స్థానిక చెక్‌పోస్టు సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో చేసిన 36 మంది టీడీపీ నాయకులను శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై కె సతీష్‌కుమార్ తెలిపారు.

నిడదవోలు: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు వర్గానికి చెందిన టీడీపీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి పట్టణంలో నిరసన ర్యాలీ చేశారు.అలాగే ఆ పార్టీలోని కుందుల సత్యనారాయణ వర్గం ఆధ్వర్యంలో స్థానిక ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో రాస్తారోకో చేశారు. పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

చాగల్లు: చాగల్లు మెయిన్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. నిడదవోలు–పంగిడి రహదారిపై కొద్దిసేపు బైఠాయించారు. కొవ్వూరు రూరల్ సీఐ వైవీ రమణ పర్యవేక్షణలో పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

కొవ్వూరు: టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని టోల్‌గేట్, గామన్ ఇండియా జంక్షన్ల వద్ద ఆ పార్టీ శ్రేణులు రాస్తారోకో చేశారు. పట్టణ పోలీసులు నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కి తరలించారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] ... తేది 26.09.2023 ... ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వ్ ధర వివరములు దిగువ తెలుపబడినవి.

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్: 08816-234189

1) రుణగ్రహీత పేరు: [illegible]. బకాయి మొత్తం: రూ.27,98,860.33 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.28,69,000/- — ధరావత్తు: రూ.2,86,900/-

2) రుణగ్రహీత పేరు: [illegible]. బకాయి మొత్తం: రూ.20,31,570.00/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: [illegible]
రిజర్వు ధర: రూ.8,41,000/- — ధరావత్తు: రూ.84,100/-

3) [illegible]
రిజర్వు ధర: రూ.10,40,000/- — ధరావత్తు: రూ.1,04,000/-

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్: 08814-224482

4) [illegible] బకాయి మొత్తం: రూ.71,20,660.91 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర: రూ.14,40,000/- — ధరావత్తు: రూ.1,44,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.20,36,000/- — ధరావత్తు: రూ.2,03,600/-

5) [illegible] బకాయి మొత్తం: రూ.65,09,558.10 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర: రూ.85,00,000/- — ధరావత్తు: రూ.8,50,000/-

పెరుపాలెం బ్రాంచ్ (09031) — ఫోన్ నెం.08814-284144

6) [illegible] బకాయి మొత్తం: రూ.14,391/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర: రూ.6,16,000/- — ధరావత్తు: రూ.61,600/-

7) [illegible] బకాయి మొత్తం: రూ.7,17,041/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. [illegible]
రిజర్వు ధర: రూ.13,40,000/- — ధరావత్తు: రూ.1,34,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 26.09.2023 మ.1.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల అమ్మకపు ప్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన రుణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 08.09.2023, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank

చాటపర్రు బ్రాంచ్ (1330) — మెయిన్ రోడ్డు, చాటపర్రు, ఏలూరు మండలం, ఏపీ–534004. ☏ 08812-231063, 8331015651

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible] ... రూ.1,04,80,321.67/- ... [illegible]

ఇ-వేలం తేది: 25-09-2023, ఉ.10.30 గం.ల నుండి ఉ.11.30 గం.ల వరకు

[illegible] ... 22-09-2023, సా.5.00 ... [illegible]

రిజర్వు ధర: రూ.6,10,000/- — ధరావత్తు మొత్తం: రూ.61,000/-

రిజర్వు ధర: రూ.10,00,000/- — ధరావత్తు మొత్తం: రూ.1,00,000/-

రిజర్వు ధర: రూ.10,90,000/- — ధరావత్తు మొత్తం: రూ.1,09,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పొందుపరచిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, చాటపర్రు బ్రాంచ్. మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08812-224510, 8331015651

ఇ-వేలం విధానం కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ ఇన్‌బ్యాంక్ ఆక్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్, ఫోన్ నంబర్లు: +91 080 2346 9661, 9444805621, 8553643144. వెబ్ పోర్టల్: "https://indianbankseauction.com".

తేది: 30-08-2023, ప్రదేశం: చాటపర్రు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తాడేపల్లిగూడెం ఇ-ఎబి (05501) బ్రాంచ్

రైల్వే స్టేషన్ రోడ్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా, ఫోన్:08818-221438

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4)లోని నిబంధనలు క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తిని అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినవి. సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఇవ్వబడిన వివరముల ప్రకారం దిగువ తెలిపిన బకాయిలు మరియు తదుపరి వడ్డీ చార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన విధంగా ఇ-వేలం ద్వారా విక్రయించబడును. ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే" ఉన్నది ఉన్నట్టుగానే స్థితిలో ఎటువంటి సహాయం లేని" పద్ధతిలో విక్రయించబడుతున్నది. అందువలన ఆస్తి అమ్మకం ఏ రకమైన వారంటీలు మరియు ఇండెమ్నిటీలు లేకుండా ఉంటుంది. దిగువ తెలిపిన ఆస్తి అమ్మకం ద్వారా బకాయిలు వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టు కొనేందుకు 13.10.2023 తేదీన వెబ్‌సైట్ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్‌లో ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

రుణగ్రహీత(లు), కో-ఆప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ ఈశ్వర్ ప్రింట్ & ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్ ఎస్ నెం.515/1, యర్రమిల్ల గ్రామం, నాచుగుంట, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర., 2) శ్రీ కలిదిండి లక్ష్మీ నారాయణ రాజు, మేనేజింగ్ డైరెక్టర్, మెస్సర్స్ ఈశ్వర్ ప్రింట్ & ప్యాక్, డి.నెం.1–123, రైల్వే స్టేషన్ రోడ్, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర, 3) శ్రీమతి కలిదిండి పద్మిని, డైరెక్టర్, మెస్సర్స్ ఈశ్వర్ ప్రింట్ & ప్యాక్, డి.నెం.1–123, రైల్వే స్టేషన్ రోడ్, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర,

బకాయిమొత్తం: రూ.6,18,52,087.74 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు

స్థిరాస్తుల వివరములు:

ఆస్తి నెం.1: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, నాచుగుంట గ్రామం మరియు పంచాయితీ, యర్రమిల్ల హెచ్/ఓ. ఉంగుటూరు, డి.నెం.6–77, ఆర్.ఎస్.నెం.515/1 లోని ఎ.1.33 ½ సెంట్లు లోని వాణిజ్య భూమి, ఫ్యాక్టరీ, షెడ్లు మరియు భవనము మెస్సర్స్ ఈశ్వర్ ప్రింట్ & ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున గలదు. ఎ.1.33 ½ సెంట్లు లోని ఎ.1.30 ½ సెంట్లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు: పుంత రోడ్డు, పడమర: అమ్మకందారుల భూమి & ఐటమ్ నెం.2బి, ఉత్తరం: పుంత రోడ్డు, దక్షిణం: కాజ నారాయణరావు గారి భూమి. ఎ.1.33 ½ సెంట్లు లోని ఎ.0.03 సెంట్లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు: ఐటమ్ నెం.2ఎ, పడమర: అమ్మకందారుల భూమి & రోడ్డు, ఉత్తరం: పుంత రోడ్డు, దక్షిణం: అమ్మకం దారుల భూమి.

రిజర్వు ధర: రూ.2,11,24,000/- — ధరావత్తు (10%): రూ.21,12,400/-

అత్యధిక బిడ్ మొత్తముపై బిడ్ పెంపుదల మొత్తము రూ.2,15,000/- అధికముగా ఉండవలెను.

ఆస్తి నెం.2 ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, నాచుగుంట గ్రామం మరియు పంచాయితీ, యర్రమిల్ల హెచ్/ఓ. ఉంగుటూరు, డి.నెం.6–71, 6–70, 6–59, ఆర్.ఎస్.నెం.535/3, 535/1సి లో ఎ.1.68 సెంట్లు లోని వాణిజ్య భూమి, షాపులు మెస్సర్స్ ఈశ్వర్ ప్రింట్ & ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున గలదు. ఎ.1.68 సెంట్లు లోని ఎ.0.25 ½ సెంట్లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు: నాచుగుంట నుండి యర్రమిల్ల రోడ్డు, పడమర: ఐటమ్ నెం.2, ఉత్తరం: బోడపూడి నరసింహారావు గారి భూమి, దక్షిణం: నెక్కలపూడి సుబ్బారావు గారి భూమి. ఎ.1.68 సెంట్లు లోని ఎ.1.42 ½ సెంట్లు విస్తీర్ణమునకు హద్దులు: తూర్పు: ఏపీఐఐసీ వారి భూమి, పడమర: యర్రమిల్ల యర్ర చెరువు, ఉత్తరం: యలమాటి రామకృష్ణ గారి భూమి, దక్షిణం: రోడ్డు.

రిజర్వు ధర: రూ.87,53,000/- — ధరావత్తు (10%): రూ.8,75,300/-

అత్యధిక బిడ్ మొత్తముపై బిడ్ పెంపుదల మొత్తము రూ.90,000/- అధికముగా ఉండవలెను.

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.05501980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0805505

ఇ-వేలం తేది & సమయం: 13.10.2023 తేదీన మ॥ 12.00 గం.నుండి సా॥ 5.00 గం.ల వరకు వేలం ముగిసే ముందు చివరి 10 ని॥ ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని॥లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము: తేది.12-10-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై తాకట్టులో గల వివరములు: తెలిసినంత వరకు ఏమిలేవు

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల అమ్మకపు ప్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన రుణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 08-09-2023, ప్రదేశం: తాడేపల్లిగూడెం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా